తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

మంగళవారం

25.02.2025 | పేజీలు : 08

Follow :



## శివరాత్రి సమీపిస్తున్నా.. పట్టింపేది?

**గోదావరిలో భక్తుల పుణ్యస్నానాలకు కెమికల్, మురికినీళ్లేనా.. ?**

**పండగ ఏర్పాట్లు పట్టించుకోని ప్రభుత్వం.. నగరపాలక సంస్థ అధికారులు**

**సింగరేణి సంస్థ అయిన పట్టించుకోవాలి..**

**నదిఒడ్డున ఉన్న శివుని భారీ విగ్రహానికి రంగులు వేయాలని డిమాండ్**

**గోదావరిఖని, జనంసాక్షి:** శివరాత్రి పండుగ సందర్భంగా గోదావరినదిలో పుణ్యస్నానాలు చేసేందుకు వచ్చే భక్తులకు కెమికల్, మురికినీరే గతా అని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని, అధికారులను ప్రశ్నించారు. ఈ నెల 26న జరిగే శివరాత్రి పండుగ సందర్భంగా రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రజలు పుణ్యస్నానాలు చేసేందుకు వస్తారని, వారు స్నానాలు చేసేందుకు నదిలో నీరులేదని, పూర్తిగా ఎండిపోయి ఉందని, భక్తుల సౌకర్యార్థం ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రభుత్వాన్ని, అధికారులను ప్రశ్నించారు. కనీసం షవర్స్ కూడా ఇంత వరకు ఏర్పాటు చేయలేదని ఆయన ఆరోపించారు. భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత అధికారులు స్పందించి వెంటనే ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నీటిని

మిగతా 2లో..

# పట్టభద్రుల పక్షాన నిలబడతా

**ఎమ్మెల్సీగా గెలిచిన వెంటనే సిపిఎస్ రద్దు కోసం కృషి చేస్తా**

**రూ. 7000 కోట్ల బకాయిల చెల్లింపులకు కృషి చేస్తా**

**డబ్బుతో ఎమ్మెల్సీ ఎన్నికలను రాజకీయం చేస్తున్న కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు**

**ఎన్నడు లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ కోసం ప్రచారం**

**ఎమ్మెల్సీ ప్రచార సభలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పులి ప్రసన్న హరికృష్ణ గౌడ్**

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 24(జనంసాక్షి) :** ఈనెల 27న జరిగే ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ మెదక్ నిజాంబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆశీర్వదించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పులి ప్రసన్న హరికృష్ణ కోరారు. సోమవారం స్థానిక యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో జరిగిన పట్టభద్రుల పెద్దపెల్లి నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పులి ప్రసన్న హరికృష్ణకు మాజీ సర్పంచ్ పడాల అజయ్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీ సంఘం నాయకులు అభిమానులు పట్టబద్రులు ఘన స్వాగతం పలికి న అనంతరం పులి ప్రసన్న హరికృష్ణను గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పులి ప్రసన్న హరికృష్ణ మాట్లాడుతూ ఎన్నడు ఎప్పుడు లేని విధంగా కని విని ఎరగని రీతిలో ఎమ్మెల్సీ ఎన్నికలకు రాజకీయ రంగులు వేస్తూ కోట్లాది రూపాయలను దుర్వినియోగం చేస్తున్నారని, కార్పొరేట్ వ్యక్తులు పోటీ చేయడంతో హెలిక్యాప్టర్లలో తిరిగి ఎమ్మెల్సీకి ప్రచారం చేసే దౌర్భాగ్య పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో నెలకొందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా తనను ఓడించేందుకు నరేందర్ రెడ్డి కి హెలికాప్టర్ల ద్వారా ప్రచారం చేయడం ఎంతవరకు సమం జసమని పట్టభద్రులు ఆలోచించాలని కోరారు. కార్పొరేట్ స్థాయి వ్యక్తులకు మధ్య బీసీ బిడ్డగా అట్టడుగు వర్గాల నుండి పోటీ చేస్తున్న తనకు పట్ట భద్రుల ఆశీర్వాదం ఉందని తాను చేసిన సేవలే తన విజయానికి నాంది పలుకుతాయని స్పష్టం చేశారు. తన చివరి శ్వాస వరకు నిరుద్యోగుల పట్టభద్రుల సంక్షేమం కోసం పోరాటం చేస్తానని పులి ప్రసన్న హరికృష్ణ స్పష్టం చేశారు.

మిగతా 2లో..





## యధేచ్ఛగా అక్రమ నిర్మాణాలు.. చర్యల్లో తీవ్ర జాప్యం

**ఆర్మూర్ (జనంసాక్షి):** ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో అనుమతికి విరుద్ధంగా నిర్మించిన అక్రమ నిర్మాణాలపై ఎన్ఫోర్స్మెంట్ టీం చర్యలు మాత్రం శూన్యంగా కనిపిస్తున్నాయి. అనుమతికి విరుద్ధంగా నిర్మించిన వ్యాపార సముదాయాలకు, మడిగెలకు, ఇంటి నిర్మాణాలకు షోకాజ్ నోటీసులతోనే సరిపెట్టారు. మున్సిపాలిటీలోని 9వ వార్డుతో పాటు, పలు వార్డులకు నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకున్నారు. నోటీసులు జారీ చేసి చర్యల నిమిత్తం ఎన్ఫోర్స్మెంట్ టీం చైర్మన్ కు పంపిస్తామన్నారు. నివేదికలు పంపిన తర్వాత చర్యలు తీసుకోవడంలో తీవ్ర జాప్యం ఏర్పడుతుంది. నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఏ ఒక్కదానిపై ఎన్ ఫోర్స్ మెంట్ బృందం చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు. ఇకనైనా మున్సిపల్ ద్వారా ఈ బృందానికి అప్పగించిన అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టాలని స్థానికులు తెలుపుతున్నారు.

# ఓటు హక్కు వినియోగించుకునేలా వెసులుబాటు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 (జనంసాక్షి): ఈ నెల 27న నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ పూర్వ జిల్లాలతో కూడిన కరీంనగర్ నియోజకవర్గ పట్టభద్రుల, ఉపాధ్యాయుల శాసన మండలి ఎన్నికల పోలింగ్ జరగనున్న సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కునేందుకు వీలుగా ప్రైవేట్ సంస్థలలో పని చేస్తున్న వారికి సంబంధిత యాజమాన్యాలు వెసులుబాటు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27న గురువారం ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కొనసాగుతుందని తెలిపారు. జిల్లాలోని వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు, ఇతర అన్ని సంస్థల యాజమాన్యాలు, నిర్వాహకులు తమ సంస్థలలో పని చేసే పట్టభద్రుల నియోజకవర్గాలలో ఓటర్లుగా నమోదైన ఉద్యోగులు, కార్మికులకు ఓటు హక్కు వినియోగించుకునేలా సౌకర్యాలను కల్పించాలని అన్నారు. పోలింగ్ రోజున ఓటు హక్కు కలిగి ఉన్న వారు నిర్ణీత సమయంలోపు ఓటు వేసేందుకు వీలుగా వారికి విధులకు ఆలస్యంగా హాజరు కావడానికి అనుమతించడం, షిఫ్ట్ల సర్దుబాటు, తక్కువ పని గంటలు కేటాయించడం వంటి వెసులుబాటు కల్పించాలని కలెక్టర్ ఆయా యాజమాన్యాలకు సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తూ పట్ట భద్రులు, ఉపాధ్యాయుల కరీంనగర్ నియోజక వర్గానికి చెందిన ఉద్యోగులు ఓటు హక్కు కలిగియున్న వారు వారి ఓటును వినియోగించుకొనుటకు ప్రత్యేక సాధారణ సెలవు ప్రకటించడం జరిగిందని, ఆయా కార్యాలయాల అధికారులు అట్టి సెలవును మంజూరు చేయవలసిందనీ తెలిపారు.

**పదవ తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించాలి**

రానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించి జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సాంగ్వాన్ పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని మండల విద్యాధికారులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు,మోడల్ స్కూల్, సంక్షేమ స్కూల్స్ ప్రిన్సిపల్స్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ లతో నిర్వహించిన విద్యాశాఖ రివ్యూ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ, పక్కా ప్రణాళికలతో పదో తరగతి పరీక్షలలో విద్యార్థులు వంద

మిగతా 2లో..

# పారదర్శకంగా పోలింగ్

### పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




**పెద్దపల్లి,ఫిబ్రవరి 24(జనంసాక్షి) :** శాసనమండలి ఎన్నికల పోలింగ్ మన పెద్దపల్లి జిల్లాలో పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. ఈ నెల 27న జిల్లాలో నిర్వహించనున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సోమవారం ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ నిర్వహణ పై శిక్షణ కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ప్రతి ఒక్కరికి అనుభవం ఉందని, ఎక్కడా తేలికగా తీసుకోకుండా ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. జిల్లాలో పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 36 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 14 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, నిబంధనలు పాటిస్తూ పోలింగ్ సజావుగా జరపాలని అన్నారు. పోలింగ్ విధుల పట్ల ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని, శిక్షణ కార్యక్రమాన్ని

మిగతా 2లో..

# ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరియాలి

- **భక్తులు స్వామి వారిని దర్శించుకునేలా ఏర్పాట్లు**
- **మహాశివరాత్రి జాతరకు 1500 మంది సిబ్బందితో పటిష్ట భద్రత: జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**



**వేములవాడ, ఫిబ్రవరి 24 (జనంసాక్షి)** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో ఈ నెల 25,26,27 తేదీల్లో మహా శివరాత్రి జాతరకు వివిధ జిల్లాల నుంచి బందోబస్తుకు వచ్చిన పోలీసు అధికారులకు, సిబ్బందికి వేములవాడ పట్టణంలోని బింగి మహేష్ ఫంక్షన్ హాల్ లో విధుల నిర్వహణపై దిశ నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆధ్యాత్మిక వాతావ రణంలో భక్తులు స్వామి వారిని దర్శించుకునేలా,ఎలాంటి అవచినీయ సంఘటనలు జరగకుండా 1500 మంది పోలీస్ సిబ్బందితో పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయడం జరిగింది. బందోబస్తుని 7 సెక్టార్స్ గా విభజించి మూడు షిఫ్టుల పద్ధతిన విధులు కేటాయించడం జరిగింది. ఎన్నో వ్యయప్రయాసాలకు ఓర్చి సుదూర

మిగతా 2లో..



## వైభవంగా ఓదెల మల్లన్న కళ్యాణ మహోత్సవం

**సతీసమేతంగా హాజరై పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే సిహెచ్ విజయరమణరావు**

**పెద్దపల్లి,ఫిబ్రవరి 24(జనంసాక్షి) :**ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ. మల్లికార్జున స్వామి వారి కల్యాణ మహోత్సవం సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే విజయరమణారావు కుటుంబ సమేతంగా హాజరై స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలతో అభివృద్ధి చేయుటకు శాయశక్తులా కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్, చీకట్ల మొండయ్య, రజనికాంత్, ఆకుల మహేందర్, నాగపూరి రావి, బోడగుంట శంకర్, చొప్పరి రాజయ్య, అంకం రమేశ్,అజ్జు, రాకేష్,కుమార స్వామి, దేవేందర్, వీరయ్య, గోపతి సాది, చింతం కుమార స్వామి, పచ్చిమాట్ల శ్రీనివాస్, నర్సింగం మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ అధికారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలి



పెద్దపల్లి,ఫిబ్రవరి 24(జనంసాక్షి) : సుప్రీం కోర్టు తీర్పు మేరకు మాదిగలకు రిజర్వేషన్లు కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతుగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించాలని మాదిగ మిత్ర మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటగిరి పాపయ్య పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ మాదిగల వర్గీకరణకు 9 శాతం చేసినందుకు కాంగ్రెస్ పార్టీ మాదిగలకు మద్దతుగా ఉన్నామని తెలిపారు. న్యాయవాది ఇరుగురాల సంతోష్, అరికిల్ల లక్ష్మణ్, తదితులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

**టిడబ్ల్యుజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్**

పెద్దపల్లి,ఫిబ్రవరి 24(జనంసాక్షి) : జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కు వినతిపత్రం అందించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు,జిల్లా ఇంచార్జి వల్లాల జగన్ లు మాట్లాడుతూ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు.జర్నలిస్టులందరికి వెంటనే ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అర్హత ఉన్న చిన్న, మధ్య తరహా పత్రికలు ఎంపానెల్మెంట్లో చేర్చాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులందరికీ ఉచిత బస్ సదుపాయం కల్పించాలని అన్నారు.రైల్వే పాసులను వెంటనే పునరుద్ధరించాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సుంక మహేష్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఫణి సుదర్శన్, నాయకులు ఇరుకుల్ల వీరేశం,సాబీర్ పాషా, సబ్బు సతీష్, చొప్పరి సుమన్,పూసాల రవి,జంగపల్లి సాగర్, సల్పాల ప్రశాంత్,శ్రీనివాస్,శోభన్,ప్రభాకర్ స్వామిలతోపాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.



# బిజెపి అభ్యర్థులకే పట్టంకట్టండి

**- ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి**

**- ఎన్నికల ప్రచారంలో బిజెపి నేతలు ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి, ఎడ్ల జోగిరెడ్డి, బొంతల కళ్యాణ్ చంద్ర**



కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకొని తిమ్మాపూర్ మండలంలోని అలుగునూర్, మహాత్మా నగర్, తిమ్మాపూర్ ప్రాంతాల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఎడ్ల జోగిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర లు సోమవారం రోజున విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో పట్టభద్రులు, టీచర్స్ లను కలిసి బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి కి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టభద్రుల, ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి, వారి సమస్యలనుగాలికివదిలేసిందన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు కనీస బెనిఫిట్స్ కూడా అందించలేని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి టీచర్స్ కూడా తగిన బుద్ధి చెప్తారన్నారు. పట్టభద్రుల , టీచర్స్ ల సమస్యల కోసం కొట్లాడింది, ముఖ్యంగా 317 జీవో కు వ్యతిరేకంగా ఉద్యమించింది కేవలం బిజెపి యే నని ఈ సందర్భంగా చెప్పారు. బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి ఆశీర్వదిస్తే పట్టభద్రుల, టీచర్స్ గొంతుకను శాసనమండలిలో వినిపించి, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు చింతం శ్రీనివాస్ , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గడ్డం అరుణ్ , నాయకులు కొత్తూరి శ్రీనివాస్, జంగాపల్లి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**కామారెడ్డి జిల్లా ప్రతిదీ ఫిబ్రవరి 24 (జనంసాక్షి):** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్ లు చేస్తూ అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్న ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని,పి డి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి జి సురేష్ అన్నారు.ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత పీ డి.ఎస్.యు కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర కార్యదర్శి జి సురేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్య పూర్తిగా వ్యాపారమయమైందని.యదేచ్ఛగా లక్షల్లో ఫీజులు వసూళ్లకు పాల్పడుతుంటే సంబంధిత విద్యాశాఖ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాయని. ఒకే పాఠశాల పేరుతో సబ్ క్యాంపస్ లను కనీస వసతులు లేకుండానే పాఠశాలలను ప్రారంభిస్తున్నారని. మరోపక్క విద్యా సంవత్సరం ముగించక ముందే



పాఠశాలు, చట్ట విరుద్ధంగా ప్రచారం చేస్తూ టీచర్స్ ని, కొంతమంది పి అర్ ఒ లను ఏర్పాటు చేసుకొని అడ్మిషన్ క్యాంపియన్ చేయాలంటూ పంపిస్తున్నారు. దీనిని పి డి యస్ యూ విద్యార్థి సంఘంగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. తక్షణమే విద్యాశాఖ అధికారులు,పేరెంట్స్ ప్రమేయంతో ఫీజులు నిర్దేశించాలని, ప్రతి ప్రైవేట్,కార్పొరేట్ పాటశాలల్లో పేరెంట్స్ కమిటీ లు నియమించాలని, ముందస్తు అడ్మిషన్లకు పాల్పడుతున్న పాఠశాల చర్యలు తీసుకోవాలని పి డి యస్ యూ గా విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు రాష్ట్ర నాయకులు రాందాస్, జిల్లా నాయకులు సతీష్, రాకేష్, బాబు ,తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్‌లా వసతి గృహ పరిసరాలు..

**ప్రధాన రహదారి పక్కనే కుప్పలుగా చెత్తపోసిన వైనం.. పట్టింపులేని అధికారులు**

పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని బాలుర వసతి గృహం సమీపంలో ప్రధాన రహదారి పక్కనే కుప్పలు కుప్పలుగా చెత్త దర్శనమిస్తుంది. నిత్యం గ్రామంలో చెత్తను సేకరించడానికి ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ అందుబాటులో ఉంచింది. కానీ చెత్తను సేకరించడంలో నిర్లక్ష్యం వహించడంతో బాలుర వసతి గృహా పరిసరాలలోనే సమీప కాలనీ వాసులు చెత్తను వేస్తున్నారు. సుమారు గత 45 రోజులుగా చెత్తను శుభ్రం చేయకపోవడంతో దుర్గంధం వెలువడుతుంది. చెత్త వల్ల దోమల బెడద అధికమైందని వసతి గృహ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుప్పలుగా పోగైన చెత్తను పశువులు ఆహారంగా స్వీకరిస్తున్నాయి. దీంతో అవి కూడా అనారోగ్యం బారిన పడే అవకాశం లేకపోలేదు. సంబంధిత అధికారులు స్పందించి చెత్తను తొలగించాలని, మళ్లీ చెత్త వెయ్యకుండా కాలనీ వాసులకు అవగాహన కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. - పెద్దకొడప్గల్ (జనంసాక్షి):




## నిరుద్యోగ పట్టభద్రుల పక్షాన నిలబడతా

తాను ఎమ్మెల్సీగా విజయం సాధించిన వెంటనే ఉపాధ్యాయ నిరుద్యోగ పట్టభద్రుల సమస్యల కోసం చట్టసభలో గల మెతుతానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.బిసి సంఘం తెలంగాణ రాష్ట్ర నాయకురాలు కీర్తి లతా గౌడ్ తో పాటు కోట రవీందర్ గౌడ్, మాజీ సర్పంచ్ పడాల అజయ్ గౌడ్, ఓయూ జెఎసి నాయకులుమహిపాల్ యాదవ్, బోయిని రంజిత్, తుమ్మ రాజ్ కుమార్, పురం రమణ, తెలంగాణ విట్టల్, మొల్గురి అంజయ్య గౌడ్, క్యాదాసి చంద్రమౌళి, గుడుగుల సతీష్,శంకర్, జగన్, హకీమ్, తోపాటు నియోజక వర్గంలోని పట్టభద్రులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పారదర్శకంగా పోలింగ్

పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు.జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరికి ఓటర్ స్లిప్ పంపిణీ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో అదనపు కలెక్టర్ డి.వేణు, ఏ ఆర్ ఓ లు గంగయ్య, సురేష్ , తాహసిల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**సర్వేయర్ల రికార్డుల నిర్వహణ పటిష్టంగా చేయాలి**

భూముల సర్వే సరిహద్దు రికార్డుల నిర్వహణ పటిష్టంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లాలోని సర్వేయర్ల కు నూతనంగా 8 ల్యాప్ టాప్ లను పంపిణీ చేశారు. అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్ శ్రీనివాసులు, సర్వేయర్లు అనిల్, సునీల్, నరేష్, శ్రీనివాస్ కృష్ణప్రియ,రాధిక,రాజశేఖర్, చారి,రఘుపతి,సాయి చరణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరియాలి

ప్రాంతాల నుంచి స్వామి వారి దర్శనానికివచ్చే భక్తులకు పోలీస్ సిబ్బంది ఓపికతో సలహాలు,సూచనలు ఇస్తూ జాతరకు వచ్చే భక్తుల మన్ననలు పొందేలా విధులు నిర్వర్తించాలని,ఎక్కడ కూడా అసౌకర్యం కలగకుండా అందరూ సమన్వయంతో విధులు నిర్వహిస్తూ జాతర విజయవంతం చేయాలన్నారు వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,సి.ఐ లు, ఆర్.ఐ లు,వివిధ జిల్లాల నుండి వచ్చిన పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకునేలా వెసులుబాటు కల్పించాలి

శాతం ఉత్తీర్ణత కు కృషిచేసి జిల్లాను అగ్రభాగంలో నిలపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతి ప్రధానోపాధ్యాయుడు ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధతో విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యేలా శ్రద్ధ వహించాలని, ఆయన కోరారు.ఫలితాలలో వెనుకబడిన పాఠశాలలు విద్యార్థుల ప్రగతిని మరింత పెంచాల్సినటువంటి అవసరం ఉందని అందుకు అనుగుణంగా ప్రతి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని, ఆయన ఆదేశించారు. ఎఫ్ ఎల్ ఎన్ లో విద్యార్థుల ప్రగతిని మరింత పెంచాలని, విద్యార్థుల కనీస సామర్థ్యాలు సాధించేలా కృషి చేయాలన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. రాజు, పరీక్షల విభాగ అసిస్టెంట్ కమిషనర్ బలరాం, డి సి ఈ బీ కార్యదర్శి లింగం, విద్యాశాఖ సమన్వయకర్తలు వేణుగోపాల్, నాగవెందర్, వెంకట రమణారావు, కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి సమీపిస్తున్నా.. పట్టింపులేదా?

విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా నది ఒడ్డున ఉన్న శివుని భారీ విగ్రహానికి రంగులు వేసి సుందరంగా తీర్చి దిద్దడం లో అధికారుల నిర్లక్ష్యం ఉందని ఆయన ఆరోపించారు. వెంటనే అట్టి విగ్రహానికి రంగులు వేసి గోదావరి తీరాన ఉన్న చెత్త చెదారాన్ని తొలగించి భక్తులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను డిమాండ్ చేశారు కనీసం సింగరేణి యాజమాన్యం అయినా ఆలోచన చేసి గోదావరికి వచ్చే భక్తులను దృష్టిలో పెట్టుకొని అయిన కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రజల పక్షాన దినేష్ కోరడం జరిగిందన్నారు.



## ముఖ్యమంత్రి సభకు తరలి వెళ్లిన కేకే

ముస్తాబాద్ (జనంసాక్షి):ముస్తాబాద్ మండలం నుండి కరీంనగర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున తరలి వెళ్లారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, యువజన అధ్యక్షులు రంజాన్ నరేష్, శీల ప్రశాంత్, భాను, ఏదునూరి భానుచందర్, కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ఎత్తున కరీంనగర్ తల్లి వెళ్లారు

## రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి



**ముస్తాబాద్ ఫిబ్రవరి (జనంసాక్షి):** ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన జంగ నిశాంత్ (16) సోమవారం సిరిసిల్ల నుండి హైదరాబాద్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు సారంపల్లి వద్ద బైక్‌పై వెళ్తున్న నిశాంత్ బైక్ ఢీకొనగా అక్కడికక్కడే మృతి చెందాడు. పోతుగల్ ప్రభుత్వ పాఠశాలలో తోటి విద్యార్థులు నివాళులు అర్పించారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా హాస్పిటల్‌కి తరలించారు.సంఘటన స్థలానికి చేరుకున్న మృతుని కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.


## సద్గురు సేవాలాల్ మహారాజు జయంతి..



**రామగుండం, జనంసాక్షి:** సద్గురు సేవాలాల్ జయంతి వేడుకల్లో శాసనసభ్యులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సతీమణి మనాలిఠాకూర్ పాల్గొన్నారు.రామగుండం శాసనసభ్యులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆదేశాల మేరకు లంబాడి తండాలో సద్గురు సేవాలాల్ మహారాజు జయంతి ఉత్సవాలలో పాల్గొన్న మనాలిఠాకూర్ మాట్లాడారు.అంతర్గాం మండలం లంబాడి తండాలో సద్గురు సేవాలాల్ మహారాజు జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ముఖ్యఅతిథిగా హాజరై భక్తులతో కలిసి సేవాలాల్ మహారాజుకు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ సద్గురు సేవాలాల్ మహారాజు బంజారా సమాజానికి మాత్రమే కాకుండా సమస్త ప్రజలకు ఆదర్శంగా నిలిచిన మహానుభావుడని ఆమె పేర్కొన్నారు.ఆయన బోధనలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయన్నారు.సేవా మార్గంలో అందరూ నడవాలని, అణగారిన వర్గాల అభివృద్ధికి ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఎంపీడీవో దివ్యదర్శనరావుకు ఘన సన్మానం

సుల్తానాబాద్,ఫిబ్రవరి 24(జనంసాక్షి) : మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్నికైన సుల్తానాబాద్ ఎంపీడీవో దివ్య దర్శన్రావును సోమవారం మండల ప్రజా పరిషత్ సిబ్బందితోపాటు ఈజీఎస్, వివిధ శాఖల అధికారులు ఘనంగా శాలువాతో సత్కరించారు.పెద్దపల్లి జిల్లా ఆర్యవైశ్య ప్రధాన కార్యదర్శి రిటైర్డ్ సూపరిండెంట్ లింగమూర్తి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు.




# ఘనంగా శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

**మంథని, (జనంసాక్షి) :** మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ యువనేత దుద్దిల్ల శ్రీను బాబు జన్మదినం సందర్భంగా సోమవారం కమాన్ పూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల కన్వీనర్ సయ్యద్ అన్వర్ ఆధ్వర్యంలో శ్రీను బాబు బర్త్డే కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ సయ్యద్ అన్వర్, మండల ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి, నాయకులు రంగు సత్యనారా యణ, ఆడపు రమేష్, అంబీరు శ్రీనివాస్, కిషన్ రెడ్డి, గడప కృష్ణమూర్తి, దాసరి గట్టయ్య, ఎండి ముస్తాక్, అబ్దుల్ రఫీక్, పిల్లి శేఖర్, సయ్యద్ ఇక్బాల్ , శవ శంకర్, అనవేన లక్ష్మిరాజం, ఎండి ఇంతియాజ్, సాట్ల రాయమల్లు, బిల్లా కృష్ణ, బోనాల సత్యం, వెంగలి రాజయ్య, బంగారు గట్టయ్య, మల్యాల చిన్న తిరుపతి, యూత్ కాంగ్రెస్ నాయకులు లల్లు మల్యాల మహేష్, పంజా సాయిరాం, చాట్ల గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.



### శ్రీనుబాబు జన్మదిన సందర్భంగా రక్తదానం




మంథని, (జనంసాక్షి) : మంథని కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి యువ నాయకులు దుద్దిల్ల శ్రీను బాబు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహించారు. బ్లడ్ డొనేషన్లో దాదాపు 50 మంది ముందుకు వచ్చి రక్త దానం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### జూలపల్లిలో విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్స్ పంపిణీ



**మంథని, (జనంసాక్షి) :** మంత్రి శ్రీధర్ బాబు సోదరులు, శ్రీపాద ట్రస్ట్ దుద్దిళ్ళ శ్రీను బాబు జన్మదినం సందర్భంగా కమాన్ పూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రెబల్ రాజ్ కుమార్ అధ్వర్యంలో జూలపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్స్ పంపిణీ చేశారు. యూత్ కాంగ్రెస్ నాయకులు రాజ మహేందర్, నవీన్ చారి, చరణ్ రెడ్డి, బొల్లంపల్లి మారుతి, మామిడి మహేష్ ,మారుతి అంజి, అభి పాల్గొన్నారు.

## అన్నార్తులకు అన్నదానం

మంథని, (జనంసాక్షి) : మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, యువ నేత శ్రీను బాబు జన్మదిన సందర్భంగా ఉమ్మడి కమాన్ పూర్ మండల కాంగ్రెస్ నాయకులు ఇనగంటి రామారావు, పీట్ల గోపాల్ ఆధ్వర్యంలో సోమవారం అన్నదానం నిర్వహించారు. కరీంనగర్, గోదావరిఖని లో అంతర్యామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం కరీంనగర్ లోని వీధియాచకులకు, నిరాశ్రయులకు, ఆకలితో అలమటించే అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే గోదావరిఖనిలో అమ్మ పరివార్ ఆధ్వర్యంలో సైతం వారు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.




## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్తులను గెలిపించండి.

సుల్తానాబాద్(జనంసాక్షి) : బార్ అసోసియేషన్ లో బిజెపి అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి కిమద్దతు తెలపడం కోసం బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి,అల్లాపూర్ శ్రీనివాస్ గొట్టిముక్కల సురేష్ రెడ్డి ప్రచారం చేయడం జరిగినది.విద్యార్థుల కోసం తన ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులను ఆదుకున్న విషయాలు తెలుపుతూ చిన్నమైల్ అంజిరెడ్డి , మల్క కోమురయ్య ఎమ్మెల్సీ పట్ట భద్రుల ఉపాధ్యాయుల మొదటి ప్రాధాన్యత ఇచ్చి బిజెపి పార్టీని అధికారంలోకి తేవాలని కోరారు. న్యాయవాదులు బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు కూకట్ల నాగరాజు, బిజెపి సీనియర్ నాయకులు కడారి అశోక్ రావు, సౌదరి మహేందర్ యాదవ్, కొమ్ము తిరుపతి, నాగులమల్యాల తిరుపతి, ఏగోలపు సదయ్య గౌడ్, గుడ్ల వెంకటేష్, గజబింకర్ పవన్, కోట నాగేశ్వర్, ఎల్లంకి రాజన్న, చిట్టవేణి సదయ్య, భూసారపు సంపత్, కందునూరి కుమార్, కొల్లూరి సంతోష్, ఏలవేణి తిరుపతి, నూనె మహేష్, బొట్టు శంకర్ గౌడ్, భాగ్యలక్ష్మి, లత, మెండ శంకర్, వేముల శ్రీనివాస్, సాయికిరణ్, ప్రశాంత్, ఈశ్వర్, అరవింద్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సుల్తానాబాద్ ప్రాథమిక సహకార సంఘాన్ని సందర్శించిన కేరళ సహకార బ్యాంకు బృందం

సుల్తానాబాద్,ఫిబ్రవరి 24(జనంసాక్షి) : భారతదేశ సహకార రంగంలో అగ్రగామిగా ఉన్నటువంటి కేరళ సహకార బ్యాంకు బృందం ఉపాధ్యక్షులు కన్నన్ ఆధ్వర్యంలో సోమవారం సుల్తానాబాద్ ప్రాథమిక సహకార సంఘాన్ని సందర్శించగా, సింగిల్ విండో చైర్మన్ కేడీసీసీ జిల్లా డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్ వారికి ఘన స్వాగతం పలికారు.రైతులకు ఇస్తున్న రుణాలతో పాటు తదితర అంశాలపై చర్చించారు. డిపాజిట్ల ద్వారా రైతులకు మరిన్ని విస్తృత సేవలు అందజేయవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కేరళ రాష్ట్ర సహకార బ్యాంకు ఉపాధ్యక్షులు కన్నన్, పాలకవర్గ సభ్యులు, గగ్రిన్, లాలు, పిళ్లై, వి కె ప్రసాద్, డీజీఎం నారాయణ, త్రివేండ్రం, సునీత, తోపాటు సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, రిజిస్టర్ వెంకటేశ్వర్లు, బ్యాంకు మేనేజర్ శశిధర్ రావు, పి డి సి సత్యనారాయణ రావు, ఏజీఎం గూడ మహేష్ శర్మ, సిబ్బంది సీఈవో బురుగు సంతోష్, శ్యామ్, రాజు, నాగరాజు, ప్రవీణ్, సంధ్య, జయంతి, సరిత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించండి

### ఎమ్మెల్సీ ఎన్నికల జిల్లా కన్వీనర్ అలజపూర్ శ్రీనివాస్

**మంథని, (జనంసాక్షి) :** ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డి, ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య లను భారీ మెజారిటీ తో గెలిపించాలని బీజేపీ పెద్దపల్లి జిల్లా ఎంఎల్సీ ఎన్నికల కన్వీనర్ అలజపూర్ శ్రీనివాస్, బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డిలు కోరారు. సోమవారం మంథని బీజేపీ కార్యాలయం లో ఎంఎల్సీ ఎన్నికల సన్నద్ధం కోసం మంథని అసెంబ్లీ నియోజకవర్గం లోని మండలాల వారీగా సమావేశం నిర్వహించి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటుచేసిన అనేక సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలు చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియపరచాల్సిన బాధ్యత బిజెపి కార్యకర్తలపై ఉందని వారు పేర్కొన్నారు. బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్, బీజేవైఎం రాష్ట్ర కోశాధికారి నీలకంఠం పాండు, అసెంబ్లీ కన్వీనర్ మచ్చగిరి రాము, మంథని టౌన్ అధ్యక్షులు మండల అధ్యక్షులు వీరబోయిన రాజేందర్, సబ్బని సంతోష్ నాంపల్లి రమేష్, బోగోజు శ్రీనివాస్, నారమళ్ళ కృష్ణ, సామల అశోక్ సమావేశంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రసన్న హరికృష్ణకు గజమాలతో సత్కారం



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 24(జనంసాక్షి) :** ఈనెల 27న జరగనున్న ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ నిజాంబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం స్థానిక నరహరి యశోద ఫంక్షన్ హాల్లో జరిగిన నియోజకవర్గస్థాయి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్సీ అభ్యర్థి పులి ప్రసన్న హరికృష్ణ ను బి ఆర్ఎస్ యూత్ నాయకులు పురం రమణ ఆధ్వర్యంలో తదితరులు గజమాలతో ఘనంగా సత్కరించారు.మాజీ సర్పంచ్ పడాల అజయ్ గౌడ్, గురుకుల సతీష్, క్యాదాశి చంద్రమౌళి తో పాటు మొల్గురి అంజయ్య గౌడ్ పాల్గొన్నారు.

### బీసీ ఐక్య సంఘర్షణ సమితి మద్దతు

సుల్తానాబాద్,(జనంసాక్షి) : ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు తమ పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు బిసి ఐక్య సంఘర్షణ సమితి నాయకులు మొల్గురీ అంజయ్య గౌడ్, బిసి ఐక్య సంఘటన సమితి మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, జిల్లా నాయకులుగట్టు శ్రీనివాస్, గౌడ్, యూత్ అధ్యక్షులు పురం రమణ, తిరుపతి గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్‌లు మద్దతు ప్రకటించారు. బీసీల వాటా కోసం చట్టసభల్లో బీసీ వాదాన్ని వినిపించే గొప్ప నాయకుడు ప్రసన్న హరికృష్ణ అని కొనియాడారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. ప్రసన్న హరికృష్ణ విజయం సాధిస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.



# ముత్తారంలో ఘనంగా శ్రీనుబాబు జన్మదిన వేడుకలు



**ముత్తారం, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :**ముత్తారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం రోజున రాష్ట్ర ఐటి శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సోదరుడు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్తారం మండల నాయకులు మాట్లాడుతూ శ్రీధర్ బాబుతో పాటు మంథని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ నిత్యం ప్రజాసేవకే అంకితమై సేవలందిస్తున్నారని అన్నారు.రాత్రి పగలు అన్ని తేడా లేకుండా ప్రజలకు సేవ చేయడంతో పాటు ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. శ్రీపాదరావు చిన్న తనయుడుగా శ్రీధర్ బాబుల ఆశలను సేవలను అందించడం లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఈ వేడుకల్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ముత్తారం పిఎసిఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరిరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య ,ముత్తారం మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు వాజిద్ పాషా, ముత్తారం మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, ముత్తారం మండల బీసీ సెల్ అధ్యక్షుడు అల్లం కుమారస్వామి, ముత్తారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కతట్ల వినీత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు. బియ్యాని శివకుమార్ తూటి రఫీ లక్కం ప్రభాకర్ దాసరి చంద్రమౌళి గోవిందుల ఆనంద్ తాళ్లపల్లి కుమార్ సింగనవేన సమ్మయ్య తాటిపాముల శంకర్ మల్యాల రాజయ్య, తీగల సత్యనారాయణ, తోడేటి శశి కుమార్, ఆకోజ్ అశోక్, యూత్ నాయకులు అను ప్రశాంత్, అనంతల రజనీకాంత్, సాదా స్వామి బర్ల రాజు, అనవేన తిరుపతి, సాయి గౌడ్ తోపాటు పాల్గొన్నారు.

# శ్రీచైతన్య పాఠశాలలో వార్షికోత్సవం




**గోదావరిఖని, (జనంసాక్షి):** స్థానిక శ్రీచైతన్య పాఠశాలలో ఘనంగా ప్రీ ప్రైమరీ యాన్యువల్ స్పోర్ట్స్-డేను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు ఎంతో కోలాహలంగా స్పోర్ట్స్-డేను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థి దశ నుండే ఇలాంటి చక్కటి ఆటల పోటీలు వారి భౌతిక ఎదుగుదలను పెంపొందించేలా కృషి చేస్తాయని, కేవలం చదువుకు మాత్రమే పరిమితం కాకుండా చదువుతోపాటుగా, సర్వతోముఖాభివృద్ధికి ఇటువంటి ఆటలు అవసరమవుతాయన్నారు.ఈ కార్యక్రమంలో జోనల్ పిఈటి రాజేందం పాల్గొని, విద్యార్థులకు వివిధ ఆటల పోటీలను తానే స్వయంగా నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ, విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడానికి, శారీరక ధృఢత్వానికి, ఆటలు అనేవి ప్రత్యక్ష సాధనాలని కొనియాడారు.తదనంతరం విద్యార్థులు వివిధ రకాల ఆటల పోటీలలో పాల్గొని ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకుని అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు, పాఠశాల డీన్ శ్యాంసుందర్, సి బ్యాచ్ ఇంచార్జ్ కిరణ్, ఇన్చార్జులు స్రవంతి, తస్లీమ్, వీరితోపాటు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జీడీకే.1,2,2ఏ రోడ్డు క్లీనింగ్ కార్మికులకు ఆటంకాలు కల్పించొద్దు

- సీఎస్పీ-వన్‌లో ఔట్‌సోర్సింగ్ కార్మికుల సంఖ్య పెంచాలి
- ఏఐటీయూసీ ఆర్‌జీ-1 అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ డిమాండ్



**గోదావరిఖని, (జనంసాక్షి):** సింగరేణి ఆర్‌జీ-వన్ ఏరియాలోని జీడీకే.1,2,2ఏ గనుల రోడ్లను క్లీనింగ్ చేస్తున్న కాంట్రాక్టు కార్మికులను ఆటంకం లేకుండా, వారిని యథాతథంగా కొనసాగించాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆర్‌జీ-వన్ అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.సోమవారం స్థానిక 2వ గని జోన్ వద్ద ఆయన రోడ్డు క్లీనింగ్ కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జీడీకే.2 ఇంక్లయిన్ జోన్ పరిధిలో పనిచేస్తున్న వారి లొకేషన్‌లు మారుస్తామని అధికారులు పేర్కొనడం సరైంది కాదని ఆయన అన్నారు.ఈ జోన్‌లో దాదాపు 25 మంది కార్మికులు గత కొన్ని సంవత్సరాలుగా కలిసిమెలిసి యాజమాన్యంకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విధులు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. జోన్‌లో సజావుగా పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులను లొకేషన్‌లు మార్చడం వల్ల వారు ఇబ్బందులకు గురి అవుతారని ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా సిఎస్పీ-వన్‌లో ప్రతి షిఫ్ట్‌లో నలుగురు కాంట్రాక్టు కార్మికులు పని చేసే చోట ముగ్గురుతో పని చేయించడం వల్ల ఉన్న వారిపై పనిభారం పడుతుందని, అనుకున్న స్థాయిలో విధినిర్వహణ జరగడం లేదని ఆయన అన్నారు. కనుక యాజమాన్యం కార్మికుల సంఖ్య పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా సెక్టార్ వన్‌లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు పనిముట్లు, రక్షణ పరికరాలు యాజమాన్యం ఇవ్వడంలేదని,దీనివల్ల కార్మికులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని ఆయన అన్నారు.కనుక కాంట్రాక్టు కార్మికులకు పని ముట్లు ఇవ్వడంతో పాటు రక్షణ పరికరాలు అందించాలని ఆయన యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆర్జీ-వన్ ఉపాధ్యక్షులు కోట వెంకన్న, నాయకులు అంజయ్య, మల్లేష్, సువర్ణ, సరోజన పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ మెంబర్‌షిప్ సంతకాల సేకరణలో నాయకులు

- జీడీకే.2వ గనిలో కార్మికులను కోరిన మడ్డి ఎల్లాగౌడ్



**గోదావరిఖని, (జనంసాక్షి):** సింగరేణి ఆర్‌జీ-వన్ ఏరియాలోని జీడీకే. 2వ గనిలో ఏఐటియుసి మెంబర్‌షిప్ సంతకాల సేకరణలో భాగంగా సోమవారం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ పాల్గొన్నారు. కార్మికుల హక్కుల సాధన కోసం, సంస్థ పరిరక్షణ కోసం పోరాటాలు, ఉద్యమాలు చేస్తున్న ఏఐ టియుసికి మెంబర్‌షిప్ కోసం కార్మిక వర్గం సంతకాలు చేసి ఆర్థిక తోడ్పాటును అందించాలని ఆయన కార్మికులను కోరారు.ఈ కార్య క్రమంలో ఏఐటియుసి ఆర్‌జీ-వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను, బ్రాంచి కోశాధికారి ఎస్. వెంకట్‌రెడ్డి, పిట్ సెక్రటరీ పొన్నాల వెంకటయ్య, సదా మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించండి



**గంభీరావుపేట ఫిబ్రవరి 24 (జనంసాక్షి):**సోమవారం రోజు గంబీరావుపేట మండల కేంద్రములో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి , వూట్కూరి నరెందర్ రెడ్డికి మొదటి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విద్యావంతులను అభ్యర్థించడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో హమీద్‌తొ పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అక్క పెల్లి బాలయ్య, జంగం రాజులు, సొషల్ మీడియా శనిగారపు శంకర్, దేశెట్టి రాజశేఖర్,చెంద్రం యాదవ్, మరియు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించండి



**గంభీరావు పేట, ఫిబ్రవరి 24 (జనంసాక్షి):** సోమవారం రోజున గంభీరావుపేట మండల శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి అయినటువంటి అంజి రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మరియు టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్యకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని ఇంటింటికి ప్రచారం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంట అశోక్ ,జిల్లా అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ, గడ్డమీద ప్రసాద్ రెడ్డి ,బిజెపి నాయకులు పత్తి స్వామి, రాజు గౌడ్ ,రాజేందర్ రెడ్డి, సత్యనారాయణ ,గుర్రపు నాగరాజు ,కోడె రమేష్ ,కిషన్ రావు, పెండల బాలయ్య రాజు నాగరాజుగౌడ్ శ్రీనివాస్ మోహన్ రాజు టేకుమల్ల రాజు తదితర నాయకులు,బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# లక్కారంలో ఉచిత కంటి వైద్య శిబిరం






**ముత్తారం, ఫిబ్రవరి 24(జనంసాక్షి) :**లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి కంటి ఆస్పత్రి వైద్యనిపులు సోమవారం రోజున ముత్తారం మండలం లక్కారం గ్రామంలో క్లబ్ కార్యదర్శి అబ్బు కేశవరెడ్డి సహకారంతో కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు ఏర్పాటు చేయడంతో జరిగింది. ఇందులో 60 మంది పాల్గొనగా క్లబ్ డైరెక్టర్ డాక్టర్ శరణ్య మారుతి యాదవ్,టెక్నీషియన్ ప్రభాకర్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించి 30 మందిని ఆపరేషన్ కోసం ఎంపిక చేయగా వారిని ఉచిత బస్ ద్వారా కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని , భవిష్యత్తులో మరిన్ని కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమానికి సహకరించిన రేకుర్తి కంటి హాస్పిటల్ చైర్మన్ కొండ వేణుమూర్తి, వైస్ ఛైర్మన్ చిదుర సురేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు క్లబ్ అధ్యక్షుడు మొలుమూరు శ్రీనివాస్, క్లబ్ కార్యదర్శి అబ్బు కేశవరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ,మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, క్లబ్ సభ్యులు పరంకుశం శ్రీనివాస చారి, ముత్తరం మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి,విష్ణు గౌడ్,కుమారస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలుకు చేయూతనిచ్చిన వీహెచ్‌ఆర్ ఫౌండేషన్



**గోదావరిఖని, (జనంసాక్షి):** రామగుండం కార్పొరేషన్ 48వ డివిజన్ పరిధి మారుతీనగర్‌లో నివాసం ఉంటున్న బండారు రమణమ్మ అనే వృద్ధురాలు గత కొంతకాలంగా పక్షవాతం బారిన పడి నడవలేని స్థితిలో ఉంది. ఆమెద యనీయ పరిస్థితి చూసిన స్థానిక 32వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కడ మండ శ్రీహరి వృద్ధురాలు అచేతన పరిస్థితిని వివరిస్తూ సాయాన్ని అందించాల్సిందిగా ఫౌండే షన్ వ్యవస్థాపకులు హరీష్ రెడ్డిని కోరారు. వెంటనే స్పందించిన హరీష్ రెడ్డి ఆ వృద్ధురాలుకు వీల్ చైర్ ని అందించాల్సిందిగా ఫౌండేషన్ సభ్యులను ఆదేశించారు. వారి ఆదేశం మేరకు ఫౌండేషన్ ఇంచార్జ్ సిగిరి రాము ఆధ్వర్యంలో ఫౌండేషన్ సభ్యులు వృద్ధురాలికి వీల్‌చైర్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌ఆర్ ఫౌండేషన్ సభ్యులు తిరుమల్, ప్రవీణ్, శ్రీధర్, సిద్ధుతో పాటు బీఆర్ఎస్ పార్టీ 32వ డివిజన్ అధ్యక్షుడు కడమండ శ్రీహరి, 28వ డివిజన్ అధ్యక్షుడు కొండ సురేష్, యూత్ అధ్యక్షులు పోయిల రవి, సుంకరి మహేందర్, రాష్ట్ర మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ (మహిళా విభాగం) గంట బభితతో పాటు డివిజన్ వాసులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సిపిఎం సంపూర్ణ మద్దతు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :** పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్కు సిపిఎం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని పార్టీ జిల్లా కమిటీ తెలిపింది. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి సిపిఎం జిల్లా కార్యదర్శి కె చంద్ర శేఖర్ మాట్లాడారు. అబద్దాల బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. అనుభవజ్ఞుడు, విద్యావేత్త ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, సిపిఎం కామారెడ్డి జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. ఈరోజు స్థానిక పాత్రికేయుల భవన్‌లో సిపిఎం ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్,అదిలాబాద్,మెదక్, ప్రస్తుత 4 జిల్లాల సంబంధించిన ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా విలేకరుల సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉమ్మడి నాలుగు జిల్లాలలో నలుగురు బిజెపి ఎంపీలు ఉండి కేంద్ర బడ్జెట్లో నిధులు తీసుకురావడంలో వైఫల్యం చెందారని, తెలంగాణ విభజన హామీలను ఏ ఒక్కటి బిజెపి నెరవేర్చలేదని,కరీంనగర్ జిల్లాకు బండి సంజయ్ కేంద్ర సహాయ మంత్రిగా ఉండి కూడా సైనిక్ పాఠశాల గాని, కొత్తగా నవోదయ పాఠశాలలు గాని తీసుకు రాలేదని, నిజామాబాదుకు పసుపు బోర్డు ప్రకటించినప్పటికీ కేంద్ర బడ్జెట్లో ఒక్కరూపాయి నిధులు కూడా కేటాయించలేదని, కాజీపేట రైల్వే కోచ్, గిరిజన యూనివర్సిటీ విభజన హామీలలో ఉన్నప్పటికీ ఏ ఒక్క అభివృద్ధి పని సాధించకుండా, బిజెపి కేవలం కులాల, మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తుందని విమర్శించారు. బీజేపీ కేంద్రంలో అధికారాన్ని అడ్డుపెట్టుకొని రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తుందని అన్నారు. వ్యాపారవేత్త, అనుభవ రహితుడు అంజిరెడ్డికి టిక్కెట్ ఇచ్చి వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరింప చేసుకోవాలని చూస్తున్నారని,, ప్రజలు గమనించి బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. సిపిఎం రాజకీయ విధానం మేరకు బిజెపిని ఓడించగలిగే శక్తి, విద్య, సామాజిక సేవ అనుభవం ఉన్న వ్యక్తి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి నే అని 13 జిల్లాల కార్యదర్శిల అభిప్రాయం ,సూచన మేరకు కాంగ్రెస్ అభ్యర్థి అయిన వూట్కూరి నరేందర్ రెడ్డి కి సిపిఎం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూన్నమని నరేందర్ రెడ్డి గెలుపుకు కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని, మేధావులను, గ్రాడ్యుయేట్లను, కలిసి విస్తృత ప్రచారం చేసి నరేందర్ రెడ్డిని గెలిపించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం కామారెడ్డి జిల్ల నాయకులు వెంకట్ గౌడ్, కొత్త నరసింహులు, ముదాం అరుణ్, పాల్గొన్నారు.

## పట్టభద్రులు నరేందర్ రెడ్డికి పట్టం కట్టాలి

◆ మాజీ ఎంపీపీ కోలేటి మారుతి



**మంథని, (జనంసాక్షి) :** కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజాంబాద్, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డిని పట్టభద్రులు ఈ నెల 27న జరిగే ఎన్నికల్లో అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించాలని ఉమ్మడి కమాన్ పూర్ మండల మాజీ ఎంపీపీ కోలేటి మారుతి ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నరేందర్ రెడ్డి గెలుపు కోసం పని చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి చూపించిందన్నారు.బిఆర్ఎస్, బిజెపి రెండు పార్టీలు కుమ్మక్కాయ ని అందుకే బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని ఆరోపించారు.

## ఆన్లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలి: ఎస్ఐ



**పెద్ద కొడప్గల్ ఫిబ్రవరి 24 (జనంసాక్షి):** ఆన్లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని పెద్ద కొడప్గల్ ఎస్ఐ మహేందర్ సూచించారు. పిల్లలకు ఫోన్ ఇచ్చే సమయంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలన్నారు. పిల్లలు ఏం చేస్తున్నారో గమనిస్తూ ఉండాలని సూచించారు. సోషల్ మీడియాలో గిఫ్టులు, బ్యాంక్‌ల పేరుతో వచ్చే అనవసర లింకులను ఓపెన్ చేయవద్దన్నారు. మోసపూరిత కాల్స్‌తో జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. వ్యక్తిగత సమాచారం అపరిచితులకు చెప్పకూడదని వివరించారు. బ్యాంకు లావాదేవీలలో ఏమైనా సందేహాలు ఉంటే నేరుగా సంబంధిత బ్యాంకుకు వెళ్లి నివృత్తి చేసుకోవాలని సూచించారు.

## ఆకస్మికంగా తనిఖీ

◆ జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి



**గాంధారి, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించి ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని, మార్చ్ 5వ తేదీ నుండి జరగబోయే పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచనలిస్తూ ఈసారి సీసీ కెమెరాలు పర్యవేక్షణలో పరీక్షలు జరుగుతాయని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలా ం సూచించారు. సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల గాంధారి ఆకస్మికంగా తనకి చేశా రు. విద్యార్థులు ఉన్న తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో ముచ్చటించి అనంతరం ప్రిన్సిపాల్ అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సలాం మాట్లాడుతూ ప్రతి అధ్యా పకులు తమ తమ సబ్జెక్టుల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచి కళాశాలకు లకు మంచి పేరు తీసుకురా వాలని సూచించారు. వచ్చే ఏడాది అడ్మిషన్ లను పెంచాలని కోరారు .విద్యార్థుల కోరిక మేం`కు లింగంపెట్, పేట్ సంగం, గాంధారి మీదుగా వచ్చే బస్సును వచ్చే విధంగా డిపో మేనేజర్ గారితో సంప్రదించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ గడ్డం గంగారాం, అధ్యాపకులు ఎన్.లక్ష్మణ్, శ్రీధర్, జెట్టి విజయ కుమార్,రమేష్, వెంకటస్వామి సరిత, సుజాతనాన్ టీచింగ్ సిబ్బంది, పాల్గొన్నారు.

## గేమ్స్ రూమ్ లాంగ్ జంప్ పిట్ ప్రారంభం



**గాంధారి, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :** మండల గౌరారం కలాన్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ శ్రీహరి సోమవారం గేమ్స్ రూమ్ మరియు లాంగ్ జంప్ పిట్ ప్రారంభించడం జరిగింది. గత పది సంవత్సరాల నుండి శిథిలావస్థలో ఉన్న గేమ్స్ రూమ్‌ను వ్యాయామ ఉపాధ్యాయుడు సత్యం, మరమ్మతులు చేయించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా గాంధారి మండల పిఆర్టియు ప్రెసిడెంట్ ప్రకాష్, జనరల్ సెక్రటరీ గంగాధర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం బాపురావు,సరోజ, లింగం, ఉమామహేశ్వర్, శశికాంత్, బాబు, నిరోష, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చేయూత



**నాగిరెడ్డిపేట,ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :** మండలంలోని నాగిరెడ్డిపేట గ్రామానికి చెందిన పుల్ల మన్నెమ్మ నివాసపు గుడిసె ప్రమాదవశాత్తు గత రెండు రోజుల క్రితం దగ్ధమై సర్వం కోల్పోవడంతో సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ నరసింహ రెడ్డి 25 కిలోల బియ్యము,బట్టలను అందజేయగా,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయ గౌడ్ నిత్యవసర సరుకులను అందజేశారు.ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికి చెందిన జీవదన్ హాస్పిటల్ వైద్యులు ఆర్థిక సహాయం వంట సామాగ్రి బట్టలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మణ్ ఠాగూర్,ఫారుక్,యాదగిరి, విజయ్,రమేష్,పెంటయ్య, సాయిలు పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి



**కథలాపూర్, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :** కథలాపూర్ మండలంలోని భూషణరావుపేట రాజారామ్ తండా గ్రామంలో సోమవారం రోజున ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీగా చిన్నమైలు అంజిరెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మల్కా కొమరయ్యలను ఓటు వేసి గెలిపించాలని ఓటర్స్ అభ్యర్థులను కలిసి అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్యాల మారుతి, కిషన్ మోర్చా అధ్యక్షుడు కోడి పెల్లి గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు వినోద్ రెడ్డి, వెంకటేశ్వరరావు, లక్ష్మణ్, తుమ్మలపల్లి మహేష్, గాంధారి శ్రీనివాస్, ప్రవీణ్, డాక్టర్ కృష్ణ, బద్రి నవీన్, పల్లె గంగాధర్, రామ్ నాయక్. తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## కన్నాలలో విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్స్ పంపిణీ



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కన్నాల ప్రభుత్వ పాఠశాలలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సోదరులు దుద్దిళ్ళ శ్రీను బాబు జన్మదినం సందర్భంగా డీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ కేశోరామ్ కాంట్రాక్టు యూనియన్ అధ్యక్షులు సూర సమ్మయ్య అధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం బసంత్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో, కన్నాల ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష పాడ్స్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో అరుకల సతీష్,మాజీ ఉపసర్పంచ్ కుమార్ గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు బుతాగడ్డల రమేష్,బాధవత్ శంకర్ నాయక్, మడిపల్లి సంజీవ్, సూర సంతోష్, సంపంగి శ్రీనివాస్, సంపంగి లక్ష్మణ్,మాజీ వార్డ్ సభ్యులు బుతాగడ్డల రమేష్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ గెలుపుకై ప్రచారం



**బిచ్కుంద, (జనంసాక్షి) :** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మండల కేంద్రంలో సోమవారం నాడు ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా నిజామాబాద్, మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వూట్కూరి మద్దతుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కడి శివచరణ్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ యువకులు ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఉద్యోగ నోటిఫికేషన్లు, రైతులకు మరిన్ని సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పుట్ట గిరీష్ గౌడ్, ఆయిల్వార్ రమేష్, సాయిని అశోక్, యువజన కాంగ్రెస్ నాయకులు అజీమ్, అబ్బు, సతీష్ పటేల్, సాహిల్ షెట్కార్, శ్రీనివాస్, రమేష్, రాము రాథోడ్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కులగణన రీసర్వే గడువును పొడిగించాలి

◆ రాజన్న సిరిసిల్లా జిల్లా బీసీ సాధికారిత సంఘం జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్



**రాజన్న సిరిసిల్లా జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 6వ నుండి సుమారు 50 రోజుల పాటు చేపట్టిన ఇంటింట సమగ్ర కుటుంబ కులగణన సర్వే నివేదికలో డోర్ లాక్ వలన,ఇతరత్ర పనుల వలన ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడంతో పాటు కొంత మంది వివరాలు తెలుపుటకు నిరాకరించడం వలన 3.1శాతం సుమారు 16 లక్షల జనాభ వివరాలు సర్వేలో నమోదు కాలేదని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిందని రాజన్న సిరిసిల్లా జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు. సర్వేలో నమోదు కానీ కుటుంబాల వివరాలను సేకరించుటకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల16 నుండి 28 వరకు రీసర్వే చేయుటకు ప్రభుత్వం నిర్ణయం తీసుకొని రీసర్వేను ప్రారంభించిందని అన్నారు. ప్రభుత్వం విధించిన గడువు ఇంకా 4 రోజులే ఉన్నందున ఈ 4 రోజులలో డోర్ లాకు, వలస వలన తప్పిపోయిన కుటుంబాలతో పాటుగా,రోడ్డు ప్రక్కన గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న వారి కుటుంబాల వివరాలను మరియు సంచార జాతుల వారి వివరాలను సేకరించుటకు ప్రభుత్వం విధించిన గడువు సరిపోనందున,మరో 15 రోజులు గడువును పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని అయన కోరారు.

## ఆర్థిక సాయం చేసిన గ్రామపంచాయతీ పాలకమండలి



**కథలాపూర్,(జనంసాక్షి) :** కథలాపూర్ మండలంలోని తక్కలపల్లి గ్రామ పరిశుద్ధ కార్మికుడు కొద్దిరోజుల క్రితం ఎనుగంటి లింగయ్య చనిపోవడంతో ఆ కుటుంబానికి గ్రామ పంచాయతీ తరఫున 10,000 రూపాయలు ఆర్థిక సాయం చేసి కుటుం బాన్ని పరామర్శించి అందజేసిన స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్, పంచాయతీ సెక్రెటరీ పూజిత, మాజీ సర్పంచ్ మోలిగే శ్రీనివాస్.

# నిరుద్యోగులకు నిర్లక్ష్యం చేసిన భాజాపా బీఆర్ఎస్

- కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం
- సీఎం సభకు హాజరైన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు





**బిచ్కుంద, (జనంసాక్షి) :**మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజామాబాద్ జిల్లా కేంద్రంలో భూమారెడ్డి కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ గత పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలు మరియు నిరుద్యోగుల పట్ల వారి నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణ నుండి ఎనిమిది మంది ఎంపీలను ఇచ్చినా సవతి తల్లి ప్రేమను చూపిస్తుందని మండిపడ్డారు. బడ్జెట్లో తెలంగాణకు కేటాయించిన నిధులు శూన్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణకు కేంద్రం నుండి రావాల్సిన నిధులు మరియు కేటాయింపులు రాకుండా అభివృద్ధిని అడ్డుకుంటున్నాడని నిప్పులు చెరిగారు. అధికారంలోకి వచ్చిన పదిహేను నెలల్లోనే అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ, పలు నోటిఫికేషన్స్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి పట్టభద్రులు అండగా నిలవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సీఎం రేవంత్ రెడ్డి పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణరావు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి, ఎల్లారెడ్డి శాసనసభ్యుడు మదన్ మోహన్ రావు, జుక్కల్ నియోజకవర్గ శాసనసభ్యుడు తోట లక్ష్మి కాంతారావు, నిజామాబాదు రూరల్ శాసనసభ్యుడు భూపతి రెడ్డి మరియు ఉమ్మడి జిల్లాలకు చెందిన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ గెలుపుకు కృషి చేయాలి

- నాయకులకు దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే తోట





**బిచ్కుంద,(జనంసాక్షి) :**మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మండలకేంద్రంలో గల బండాయప్ప ఫంక్షన్ హాల్‌లో బిచ్కుంద, జుక్కల్, మద్నూర్, డోంగ్లి మండలాల నాయకుల రివ్యూ సమావేశంలో సోమవారం నాడు ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలని క్యాడర్ ను ఆదేశించారు. పట్టభద్రుల లిస్ట్ తీసుకొని వారి ఇంటికి వెళ్లి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి మరియు ఉద్యోగ నియామకాలు తదితర అంశాలను వారికి వివరించి ప్రజా ప్రభుత్వానికి అండగా నిలబడాలని కోరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మలికార్జున్ అప్ప షెట్కార్, నౌషా నాయక్, దేవర్శెట్టి అశోక్, సతీష్ పటేల్, సాహిల్ షెట్కార్, సాయిని అశోక్, నయిమ్, ఆయిల్వార్ రమేష్, మసూద్, అజీమ్, మొహమ్మద్ అబ్బు, ఖలీల్, బాలకృష్ణ, పోతుల్ అనిల్, మనోజ్, నాగ్నాథ్, గంగాధర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రకటించిన కొత్త డైట్ మెనూ అమలు చేయాలి






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :** ప్రభుత్వం ప్రకటించిన కొత్త డైట్ మెనూ అమలు పరచాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వసతి గృహాలు, రెసిడెన్షియల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఫుడ్ సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ప్రకటించిన కొత్త డైట్ మెనూ ప్రకారం భోజనం అందించాలని తెలిపారు. అలాగే శుద్ధమైన త్రాగునీరు సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. కూరగాయలు, పప్పు దినుసులు, బియ్యం నాణ్యత గల సరుకులు కాంట్రాక్టర్ నుండి సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రుచికరమైన భోజనాన్ని వండిన వెంటనే రుచి చూసిన తరువాత పిల్లలకు పెట్టాలని తెలిపారు. వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు ను ప్రత్యేక అధికారులు తనిఖీ చేయడం జరుగుతుందని, హైజనిక్ భోజనం మెనూ ప్రకారం అందించాలని తెలిపారు. వసతి గృహాల్లో అవసరమైన పనుల ప్రతిపాదనల మేరకు పనులు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు వి. విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ, బి.సి., మైనారిటీ సంక్షేమ అధికారులు రజిత, స్రవంతి, దయానంద్, ఫుడ్ సేఫ్టీ అధికారిని శిరీష్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పిటీసి



**నాగిరెడ్డిపేట,ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :**లింగంపేట మండలంలోని మోతే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఏలేటి రాంరెడ్డి మాతృమూర్తి ఆదివారం మృతి చెందడంతో సోమవారం నాగిరెడ్డిపేట మండలం మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి పలువురు నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి మనోహర్ రెడ్డి మాజీ సర్పంచ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనో ధైర్యంతో ఉండాలని సూచించారు. అనంతరం ఎంపీటీసీ రాంరెడ్డిని కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల మాజీ జడ్పిటిసిలు శ్రీలత సంతోష్ రెడ్డి,తిరుమల గౌడ్,మాచారెడ్డి రాంరెడ్డి,ఆత్మకూర్ మాజీ సర్పంచ్ బాలరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్‌లను పరిశీలించిన సబ్ కలెక్టర్




**పెద్ద కొడప్గల్ ఫిబ్రవరి 24 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని పోలింగ్ బూత్‌లను సోమవారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి పరిశీలించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ బూత్‌లలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, తహసిల్దార్ దశరథ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని
# గెలిపించాలని ముమ్మర ప్రచారం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి,(జనంసాక్షి) :**ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ సలహాదారులు గౌరవనీయులు మహమ్మద్ ఆలీ షబ్బీర్ ఆదేశాల మేరకు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వూట్కూరి నరేందర్ రెడ్డి (ఆల్ఫోర్స్)ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఈరోజు కామారెడ్డి పట్టణ మరియు కామారెడ్డి మండలానికి సంబందించిన పట్టభద్రులను కలవడం జరిగింది. ఇందులో కామారెడ్డి పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు బొంద రాజ్ కుమార్,,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బట్టెంకి బాల్ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు తమ్మడి స్వామి, కామారెడ్డి పట్టణ అధ్యక్షులు కొమ్ము కుమార్, బట్టెంకి బలరాం, రాగుల రమేష్, అశోక్,దేవరాజ్, రెడ్యానాయక్, మొదలగువారు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపిన ప్రైవేట్ కళాశాలల అధ్యాపకులు




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :**తుది జాబితాలో ఉన్న వారి ఓట్లను యధావిధిగా ఉంచాలని నిరసన తెలంగాణ లెక్చరర్ల ఫోరం అధ్యక్షుడు డాక్టర్ బాలు, కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు కళాశాలలు పాఠశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు ఉపాధ్యాయుల టీచర్ ఎమ్మెల్సీ ఓట్లను తప్పుడు ఫిర్యాదుతో తొలగించడం జరిగిందని, తుది జాబితాలో ఉన్న ఓట్లను ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కేవలం తప్పుడు ఫిర్యాదు ఆధారంగా తొలగించడం సరికాదని, తుది జాబితాలో ఉన్న వారందరినీ ఓటు వేయడానికి అనుమతించాలని, ఈ విషయమై కామారెడ్డి జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించాలని, తెలంగాణ లెక్చరర్ల ఫోరం జిల్లా అధ్యక్షులు డాక్టర్ బాలు అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ మహేందర్ రెడ్డి పేరుతో తప్పుడు ఫిర్యాదు చేయడం జరిగిందని, కొందరు ఎమ్మార్వోలు అవగాహన లోపంతో ప్రైవేటు అధ్యాపకులు ఉపాధ్యాయుల ఓట్లను తొలగించారని,అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేసి తుది జాబితాలో ఓట్లు వచ్చిన తర్వాత ఎలా తొలగిస్తారని, ప్రశ్నించారు. ,ప్రజాస్వామ్యంలో ఉన్నత విద్యావంతుల ఓట్లను తొలగించడం చాలా బాధాకరమని, దీనిపైన జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని, అర్హులైన వారందరి ఓట్లను యధాతథంగా ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకుల సంఘం పట్టణ అధ్యక్షుడు నరేందర్ గౌడ్,బీమా గౌడ్,రవి,శ్రీధర్‌లు పాల్గొనడం జరిగింది.

# ఉద్యోగులతో మమేకమై పని చేయాలి

◆ ఏరియా జనరల్ మేనేజర్ వెంకటయ్య ◆ నిమ్‌లో శిక్షణా తరగతులను ప్రారంభం



**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 24 (జనంసాక్షి):** ఉద్యోగులతో మమేకమై పని చేయలని ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య సింగరేణి డిప్యూటీ మేనేజర్లకు సూచించారు. సోమవారం నిమ్‌లో ఏర్పాటు చేసిన శిక్షణా ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. సింగరేణి సంస్థలో అండర్ మేనేజర్ నుండి డిప్యూటీ మేనేజర్‌గా ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు శిక్షణ తరగతులను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణలో 38 మందిలో అండర్ మేనేజర్ నుండి డిప్యూటీ మేనేజర్ గా ఉత్తీర్ణత సాధించిన అధికారుకు వారం రోజులపాటు సింగరేణి సంస్థలోని వివిధ అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. క్రింది స్థాయి ఉద్యోగులతో కలిసి మెలిసి వారితో మమేకమై, ఉద్యోగుల సాదక, బాదకలను అడిగి తెలుసుకుని పని చేయాలన్నారు. అలాగే ఈ శిక్షణ ద్వారా ప్రతిభ, సామర్థ్యం, పని సంస్కృతలను పెంచుకుంటూ ముందుకు సాగాలని నిరంతరం నేర్చుకుంటూ సంస్థ పురోభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజీఎం ఏం.రాముడు, డిజిఎం (నిమ్) ఎస్డీఎం హుస్సైనీ, జియాలజిస్ట్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మధుమేహ వ్యాధి నిర్ధారణ పరీక్షా యంత్రాన్ని ప్రారభించిన జీఎం




**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 24 (జనంసాక్షి):** ఆర్జీ-2 ఏరియా వకిల్‌పల్లి గనికి సంబంధించి జరిగిన ప్రజా అభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోని రేమేడియేషన్ ప్లాన్ క్రింద 8 ఇంక్లైన్ కాలనీ సెక్టార్3 డిస్పెంసరి నందు హెచ్‌బీఎ1సీ మధుమేహ వ్యాది నిర్ధారణ పరీక్షా యంత్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. సోమవారం సెక్టార్-3 డిస్పెన్సరీలో ఏర్పాటు చేసిన మధుమేహ వ్యాది నిర్ధారణ పరీక్షా యంత్రాన్ని జీఎం బండి వెంకటయ్య ప్రారంభించి మాట్లాడారు. ఈ యంత్రము ద్వారా మధుమేహ వ్యాది గ్రస్తులకు వ్యాది నిర్ధారణ కచ్చితమైన, సమయాభావం లేకుండా ఫలితాలను అందించడం జరుగుతుందని జీఎం, మెడికల్ సూపరింటెండెంట్ డా॥ మహిపాల్‌లు తెలిపారు. ఈ యంత్రం ద్వారా ఉద్యోగుల మధుమేహ వ్యాది ప్రతి మూడు నెలలకు ఒకసారి పరీక్షకు హాజరు కావడం వలన వ్యాధి హెచ్చు తగ్గులు మానిటరింగ్ చేసుకోవడం జరుగుతుందని, అలాగే మధుమేహ వ్యాది నిర్ధారణ యంత్రం ద్వారా పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకునే విధంగా మెడికల్ క్యాంప్‌లలో ఉపయోగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ నర్సింహులు, వకీల్ ఎస్ఓటుజీ ఎం ఏం.రాముడు, వీకేపీ గని అఫిషియేటింగ్ ఏజెంట్ సంతోష్ కుమార్, డిజిఎం (ఐఇడీ) మురళీకృష్ణ, వీకేపీ గ్రూప్ ఇంజినీర్ చంద్ర శేఖర్, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, పర్యావరణ అధికారులు సురేష్ బాబు, వేణు, సీనియర్ ఎస్టేట్స్ అధికారి సునీత, వైద్యులు డా. చంద్రశేఖర్, డా.వెంకటేశ్వర్లు, పారా మెడికల్ సిబ్బంది, పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా చేరడానికి ప్రోత్సహించాలి

◆ అదనపు కలెక్టర్ అరుణశ్రీ




**గోదావరిఖని, (జనంసాక్షి):** పద్దెనిమిది నుండి ఆరవై సంవత్సరాల లోపు ఉన్న పేద మహిళలందరూ స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా చేరేలా ప్రోత్సహించాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ ఎసి ) జె. అరుణ శ్రీ అన్నారు. ఎఫ్‌సిఐ క్రాస్ రోడ్స్ లోని మహిళా స్వశక్తి భవన్‌లో సోమవారం నిర్వహించిన రామగుండం పట్టణ మహిళా సమాఖ్య కార్యవర్గ సభ్యుల సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు . ఈ సంధర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొత్త స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయాలని అన్నారు. స్వశక్తి మహిళలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు స్త్రీ నిధి . ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా సబ్సిడీ రుణాలు పొందేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఇందిరా మహిళా స్వశక్తి పథకం ద్వారా ఎక్కువ మంది స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం బ్యాంకు లింకేజీ లక్ష్యం పెంచిన నేపధ్యంలో అర్హత ఉన్న స్వశక్తి మహిళలు రుణం పొంది సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. స్వశక్తి సంఘాల్లో, వార్డు సమాఖ్యల్లో నిర్ణీత కాల వ్యవధిలో నాయకత్వ మార్పిడి జరగాలని అన్నారు. బ్యాంకర్ల సహకారంతో వీధి వ్యాపారులకు పిఎం స్వనిధి రుణాల పంపిణీ వెంటనే జరిగేలా చూడాలని అన్నారు.రామగుండం నగరం మెరుగైన ర్యాంక్ సాధించడానికి స్వచ్ఛ సర్వేక్షణ్‌లో పౌర స్పందనపై ప్రజలకు అవగాహన కల్పించి ఎక్కువ మంది నమోదు చేసేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో మెప్మా డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ సతీష్, స్త్రీ నిధి మేనేజర్ రాజారావు , మెప్మా టిఎంసి మౌనిక , రామ గుండం పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షురాలులతా మోహన్ , కమ్యూనిటి ఆర్గనైజర్లు ఊర్మిళ, వార్డు సమాఖ్యల ప్రతినిధులు పాల్గొ న్నారు.

# అన్నదాతలకు యూరియా కష్టాలు



**ఉమ్మడి మేడిపల్లి మండలం, (జనంసాక్షి) :**ఫిబ్రవరి 25 మండలల్లో మేడిపల్లి, భీమరం, వల్లంపల్లి,పోరుమళ్ల, ప్రాథమిక సహకార సంఘాల పరిధిలోని గోదాముల్లో యూరియా కొరత తీవ్రంగా ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.గత రెండు నెలలుగా వ్యవసాయ పంటల సాగుకు ప్రణాళికలను సిద్ధం చేయడంలో వ్యవసాయశాఖ అధికారులు విఫలం కావడంతో, ఏ పంటకు ఎంత మోతాదులో ఎరువులు వేయాలి అని తెలియక రైతులు ఆవేదన చెందుతున్నారు. యూరియా లారీ లోడు వచ్చిన మరుసటి రోజు తెల్లవారుజామున 5-00 సమయానికి తమ ఆధార్ కార్డులు,తమ చెప్పులు వరుస క్రమంలో ఉంచి మద్యాహ్నం ఒంటి గంట వరకు లైన్‌లో ఉన్న ఒక్కరికీ రెండు బస్తాల చొప్పున వచ్చిన వచ్చినవారు సరిపోవడం లేదని ఆవేదన,రానివారు మరల లోడు ఎప్పుడు వస్తుందో తెలియక ఆవేదన వ్యక్తంచేశారు. దీనికి సంబంధించిన అధికారులు స్పందించి వెంటనే తమ పంటలకు నష్టం వాటిల్లకుండా చూడాలని రైతులు కళ్లతో ఎదురు చూస్తున్నారు.

## ఎంగేజ్మెంట్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు



**నాగిరెడ్డిపేట,ఫిబ్రవరి 24(జనంసాక్షి) :**మండలంలోని నాగిరెడ్డిపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్,భారత్ గ్యాస్ ప్రొప్రైటర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విట్టల్ రెడ్డి తనయుడు కిషన్రెడ్డి ఎంగేజ్మెంట్ వేడుకలు హైదరాబాదులోని కొండాపూర్ తెలంగాణ కాంట్రాక్టర్స్ క్లబ్లో నిర్వహించగా అట్టి వేడుకల్లో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, ఆకిడి గంగారెడ్డి,విక్రాంత్ రెడ్డి పాల్గొన్నారు.

# ఎంపీడీవో దివ్య దర్శన్ రావుకు అభినందనల వెలువ

◆ సన్మానించిన మాజీ ఎంపీపీ బాలాజీరావు



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 24(జనంసాక్షి) :** మండల అభివృద్ధి అధికారుల సంఘం జిల్లా అధ్యక్షునిగా సుల్తానాబాద్ ఎంపీడీవో దివ్యదర్శనం రావు ఎంపిక కావడం పట్ల అభినందనలు వెల్లివిరుస్తున్నాయి. మాజీ ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు, మాజీ ఎంపిటిసి సభ్యులు శీలం శంకర్ సోమవారం ఎంపీడీవో దివ్య దర్శనరావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షునిగా ఎన్నిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం వ్యక్తం చేస్తున్నారు.

# మెజీషియన్స్ డే వేడుకలలో రాజాకు సన్మానం




**గోదావరిఖని, (జనంసాక్షి):** ఇంద్రజాలికులు, బహుముఖ ప్రజ్ఞాశాలి మేజిక్ రాజాను వరంగల్ మెజీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఆత్మీయంగా సన్మానించారు. ప్రపంచ ప్రఖ్యాత ఇంద్రజాలికులు పిసి సర్కార్ (సీనియర్) జయంతిని పురస్కరించుకుని వరంగల్ జిల్లా కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపంలో వరంగల్ మెజీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఇంద్రజాలికుల దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. నాలుగు దశాబ్దాలుగా ఇంద్రజాల రంగానికి విశిష్ట సేవలందిస్తున్న గోదావరిఖనికి చెందిన సీనియర్ మెజీషియన్ మేజిక్ రాజాను ఈ వేడుకలలో అతిథులు, సభ్యుల చేతుల మీదుగా పూలమాలలు శాలువాలతో ఆత్మీయంగా సన్మానించారు. జ్ఞాపికను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు ఏ.దశరథం, జే. శ్రీనివాస్ రెడ్డి, మార్త రవి, కే.ఆనంద్, ఆర్.నారాయణ, అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాం కళ్యాణ్, పీ.జయకర్, సభ్యులు జీ.రాజశేఖర్, బీ.వినయ్ లాజరస్, డీ.భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్‌కు బానిసలు కావద్దు




**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 (జనంసాక్షి) :**యువత డ్రగ్స్ కు బానిసలు కావద్దని యువ నాయకుడు వ్యాపారవేత్త మొట్టల మహేష్ అన్నారు. సోమవారము వేములవాడలో నేటి నుండి జరగబోయే జిల్లా స్థాయి డిస్టిక్ ఆర్పిఎల్ సీజన్ 7 సందర్భంగా క్రికెట్ క్రీడాకారులకు టీ షర్టు టోపీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహేష్, నిమ్మశెట్టి విజయ్‌లు మాట్లాడుతూ యువత డ్రగ్స్‌కు బానిసలు కాకుండా మంచిక్రీడాకారులుగా ఎదగాలన్నారు. యువత డ్రగ్స్‌కు బానిసలు కావడంతో వారి తల్లిదండ్రులు ఎంతో క్షోభను అనుభవిస్తారన్నారు. క్రీడాకారులకు మా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నరు.ఆర్గనైజర్స్ మాట్లాడుతూ నేడు జరగబోయే ఆర్పిఎల్ సీజన్‌లో క్రికెట్ క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని టోర్నమెంట్ ని విజయవంతంచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులు మ్యాన సంతోష్, సతీష్, వంగాల శంకర్, కళ్యాణ్,పిల్లి నిఖిల్ గౌడ్,రాజు,నవీన్ పాల్గొన్నారు.

# తెలంగాణ క్వీన్స్‌లాండ్ మధ్య సంబంధాలు బలోపేతం

◆ ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** ఆస్ట్రేలియా లోని క్వీన్స్‌లాండ్‌కు ఆర్థిక, వాణిజ్యం, ఉపాధి, శిక్షణ కోసం మంత్రి రోస్లిన్ బేట్స్, హిల్లరీ మెక్‌గేచీ, ఆస్ట్రేలియన్ కాన్సుల్ జనరల్ మిస్టర్ ఆండ్రూ కొలిస్టర్‌లతో తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోమవారం ఉత్పాదక సమావేశాన్ని నిర్వహించారు. తెలంగాణ, క్వీన్స్‌లాండ్ మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి కీలకమైన రంగాలను గుర్తించే ఫలవంతమైన చర్చలు జరిగినట్లు మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. లైఫ్ సైన్సెస్, ఫార్మాస్యూటికల్స్, స్పోర్ట్స్ డెవలప్‌మెంట్, స్కిల్స్ డెవలప్‌మెంట్, ఎడ్యుకేషన్, స్టూడెంట్ మొబిలిటీ, అగ్రికల్చర్, ఫుడ్ ఇన్నోవేషన్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ క్వాంటం టెక్నాలజీస్ అనేవి మనం సహకారం కోసం అపారమైన సామర్థ్యాన్ని చూసే రంగాలు అని, ఈ సందర్భన క్వీన్స్‌లాండ్, తెలంగాణ మధ్య పెరుగుతున్న ఆర్థిక, వాణిజ్య సంబంధాలలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందన్నారు. ఇది క్లిష్టమైన పరిశ్రమలలో భవిష్యత్తు భాగస్వామ్యానికి మార్గం సుగమం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.